# పోకలాట

చల్లపల్లిలో అమ్మమ్మగారి ఇంట్లో ఒక చావడిలాగా ఉండేది. మేము పిల్లలము అంతా వేసంకాలం సెలవలకి వెళ్ళినప్పుడు మా కాలక్షేపంకోసం, పెద్దవాళ్ళకి మా అల్లరితో తలకాయనొప్పి లేకుండా ఉండటం కోసం , మా మేనమామలు మా చేత ఒక ఆట ఆడించేవాళ్ళు. దాని పేరు "పోకలాట". పోక అంటే తెలుసు కదా - తాంబూలంలో వేసుకునే వక్క.

ఆట మొదలు పెట్టే ముందు వక్కలు కొన్ని అందరు పిల్లలకీ సమానంగా పంచి ఇచ్చేవాళ్ళు. తరువాత పిల్లలు అందరినీ ఒక చోట చేర్చి రెండు గుంపులుగా విడగొట్టే వాళ్ళు.

అందరికన్నా చిన్నవాడిని ఒకడిని మధ్యలో కూర్చోపెట్టి ఒక వక్క తీసుకుని వాడి మోకాలు మీద బోర్లించి పెట్టేవాళ్ళు. ఇక్కడ ఈ ఆటలో పందెం కూడా ఉండేది అండోయ్. అలా బోర్లించి ఉన్న వక్కని చూపుడు వేలితో పైకి ఎగరగొట్టి అది బోర్లా పడుతుందా - వెల్లకిలా పడుతుందా అని పిల్లలకి పందెం అన్నమాట.

పందెంగా తమ జేబుల్లో ఉన్న వక్కలు కింద పెట్టాలి అన్నమాట. ఎవరు గెలిస్తే వాళ్ళకి ఓడిపోయిన జట్టు వాళ్ళు వక్కలని ఇచ్చెయ్యాలి. అదీ పందెం. గొప్ప కాలక్షేపంగా ఉండేది మరి. ఇలాంటి గొప్ప కాలక్షేపం ఆటలు ఇప్పుడు ఎవడూ ఆడట్లేదు అనుకోండి. కానీ ఈ "పోకలాట" గురించి రాయాలి అనిపించి రాసాను.

Keywords: pOkalATa, vakka, pOka chekka, china pillala aaTalu, Andhra dESa ATalu



PDF created with pdfFactory trial version www.pdffactory.com